# దేవుని బిడ్డలు బైబిల్ చదివేలా మార్టిన్ లూథర్ సహాయపడ్డాడు

**ప్రార్థన:** "ప్రియమైన ప్రభువా, అసంఖ్యాకమైన విశ్వాసులలో పాతుకొనిపోయిన అబద్ధబోధనలను సరిదిద్దడానికి మార్టిన్ లూథర్ ఎలుగెత్తి చెప్పిన గొప్ప బైబిల్ సత్యాలను పిల్లలు హత్తుకొని జీవించేలా దయచేసి సహాయం చేయండి."

సాతాను ఈ విధంగా అంటాడు :



**బైబిల్ వాక్యాన్ని మర్చిపొండి. ప్రజలు ఏం వినడానికి ఇష్టపడుతున్నారో దానినే బోధించండి.**

దేవుని వాక్యానికి బదులుగా మనం మానవ సంప్రదాయాలను బోధించినట్టయితే సాతానును సంతోషపర్చిన వారమౌతాము.

పిల్లల వయసుకు మరియు అందుబాటులో ఉన్న సమయానికి తగిన కార్యక్రమాలను ఎన్నుకొండి.

ఒక పెద్ద పిల్లవాడుగాని లేదా ఎవరైనా పెద్దవారు గాని యేసు పరిసయ్యులతో ఏం చెప్పాడో వివరించే కథను **మార్కు 7:1-13** ఆధారంగా చెప్పాలి.


పిల్లలను క్రింది **ప్రశ్నలడగండి:**

- పరిసయ్యులు అంటే మత నాయకులు, దేవుని ఆజ్ఞలకు బదులుగా ఏమిబోధించారు?
- మనుష్యుల ఆజ్ఞలకు బదులుగా మనం బైబిల్‌నెందుకు బోధించాలి?

దేవుని వాక్యాన్ని పరిరక్షించి దాని విలువను చాటి చెప్పిన మార్టిన్ లూథర్ కథను నాటికగా ప్రదర్శించండి.

- పిల్లలు నాటికను ప్రదర్శించడానికి ఆరాధనను నడిపించే ముఖ్య నాయకునితో కలిసి ఏర్పాట్లు చేయండి.
- కథలోని అన్ని భాగాలను ప్రదర్శించనవసరం లేదు.
- పెద్దపిల్లలు చిన్నపిల్లలకు నాటిక ప్రదర్శనలో సహాయపడాలి.
- లూథర్, సహాయకుడు, అధికారి మరియు కథకుని పాత్రలను పెద్దవారుగాని లేదా పెద్ద పిల్లలుగానీ ధరించాలి.
- చిన్నపిల్లలు రైతుల మరియు సైనికుల పాత్రలు ధరించాలి.
- కథకుడు తాను చెప్పవల్సిన దానిని ఈ విధంగా చదవవచ్చు. "ప్రియ ప్రభువా లక్షలాది మంది విశ్వాసులలో నాటుకొని పోయిన తప్పుడు బోధనలను సరిచేయడానికి మార్టిన్ లూథర్ బోధించిన గొప్ప బైబిల్ సత్యాలను ఈ పిల్లలు హత్తుకొని జీవించేలా సహాయం చేయండి.

**కథకుడు:** మార్టిన్ లూథర్ జర్మనీకి చెందిన ఒక రోమన్ క్యాథొలిక్కు మత గురువు. మనం అతన్ని గూర్చి చరిత్ర పుస్తకాల ద్వారా తెలుసుకోగలం కాని బైబిల్ ద్వారా తెలుసుకోలేం. ఎందుకంటే బైబిల్ వ్రాయబడిన ఎన్నో సంవత్సరాల తర్వాత అతడు జీవించాడు.



Martin Luther

**రైతులు:** బాగా తాగినట్టుగా తూలుతూ అటూఇటూ నడవాలి. కొందరు మత్తుతో సోలిపోయినట్టుపడిపోవాలి.

**సహాయకుడు:** (లూథర్‌తో) మార్టిన్ లూథర్! ఏమైనా చేయి. నీవు మా గురువువు. ఆ రైతులు బాగా తాగి ఉన్నారు. ఈ స్థితిలో వారు 'టెట్జెల్'ను బట్టి ఏ దుష్కార్యమైనా చేయవచ్చు.

**లూథర్:** (కోపంగా) "టెట్జెల్" ఎవరు?

**సహాయకుడు:** పోప్ కొరకు సెయింట్ పీటర్ కెథెడ్రల్ కట్టడానికి డబ్బు పోగుచేసేందుకు అతడు రోమ్ నుండి వచ్చాడు. ఎవరైతే ఆ పని నిమిత్తం ధారాళంగా ఇస్తారో వారికి సంఘం సంపూర్ణ పాపక్షమాపణను దయచేస్తుందని అతడు ప్రజలందరికీ చెప్తున్నాడు.

**లూథర్:** లేదు ప్రజలు తమ రక్షణను డబ్బు చెల్లించి కొనుక్కోలేరు. దేవుని కృప మరియు క్షమాపణ పరలోకం నుండి రోమ్‌లో ఉన్న పోప్ ద్వారా మన వద్దకు ప్రవహించవు. నేను దీనిని వ్యతిరేకిస్తూ ఒక పత్రం వ్రాసి అందరూ చూడగలుగునట్లు దేవాలయ ద్వారానికి అతికిస్తాను. (ఒక కాగితం మీద ఏదో వ్రాసినట్టు చేసి మేకు ద్వారా గోడకు కట్టినట్టు చేయాలి)

**సహాయకుడు:** ఆ కాగితాన్ని చూసి "దీనిలో ఒక్క పదం కూడ నాకర్థం కావడం లేదు. ఇది లాటిన్ భాషలో వ్రాయబడి ఉంది.

**కథకుడు:** ఎవరో లూథర్ వ్రాసిన దానిని అనేక ప్రతులుగా చేసి ఐరోపా ఖండంలోని అన్ని దేశాలకు పంపించారు. ఒక సంఘ నాయకుడు లూథర్‌తో ఏమంటున్నాడో వినండి. అనాలి.

**అధికారి:** (లూథర్‌తో) రోమ్‌లో ఉన్న పోప్ అగ్రహోదగ్రుడయ్యాడు పవిత్ర రోమా దేశపు చక్రవర్తి కూడ మీరు వ్రాసిన దానిని వెనక్కి తీసుకోవాలని అంటున్నారు.

**లూథర్:** నేను వ్రాసిందంతా బైబిల్ నుండే. దాన్ని ఏమాత్రం వెనక్కి తీసుకోను.

**అధికారి:** ఆలాగైతే పోప్ నిన్ను సంఘం నుండి బహిష్కరిస్తాడు. అయినా నీవు ఇలాగే కొనసాగిస్తే చక్రవర్తి నిన్ను కాల్చివేస్తాడు.

**లూథర్:** మార్కు 7:6–9లోని వాక్య భాగంలో యేసు ఏమన్నాడో వినండి. "అందుకాయన వారితో ఈలాగు చెప్పెను – ఈ ప్రజలు పెదవులతో నన్ను ఘనపరచుదురుగాని వారి హృదయము నాకు దూరముగా ఉన్నది. వారు మానవులు కల్పించిన పద్ధతులు దేవోపదేశములని బోధించుచు, నన్ను వ్యర్థముగా ఆరాధించుదురు."

**కథకుడు:** అధికారులు బలవంతంగా చక్రవర్తితో లూథర్ సమావేశమయ్యేలా చేశారు.

**సైనికులు:** లూథర్ చేతులు కట్టేసి అధికారి వద్దకు తీసుకొని రండి.

**అధికారి:** నీవు వ్రాసిన వాటన్నింటి కాపీలు మావద్ద ఉన్నాయి. నీవు ఇప్పుడైనా వాటిని వెనుకకు తీసుకోవాలి.

**లూథర్:** నేను వ్రాసిన దానిలో ఏం తప్పులున్నాయో దేవుని వాక్యం ద్వారా చూపించనిదే నేను దానికి ఒప్పుకోను. నేనిదే మాటమీద నిలబడి ఉంటాను. దేవుడేనాకు సహాయం చేయునుగాక!

**సైనికులు:** "అతన్ని చంపండి!" "అగ్నితో కాల్చివేయండి" అని కేకలు వేయాలి. "అతని నాలుకను కత్తిరించాలి" అని అరవాలి.

**కథకుడు:** ఈ సంఘటన తర్వాత లూథర్ స్నేహితులు అతన్ని ఒక కోట బురుజులో దాచిపెట్టారు కాబట్టి చక్రవర్తి అతన్ని చంపలేదు. అక్కడ అతడు బైబిల్‌ను జర్మన్ భాషలోకి మొదటిసారిగా అనువదించాడు. ఇతర దేశాలలోని విశ్వాసులు లూథర్ మాదిరిని అనుసరించారు. మరియు యేసు నందు విశ్వాసముంచేవారిని దేవుడు ప్రేమతో రక్షిస్తాడని బోధించారు. ఈ ఆలోచనా విధానం అతివేగంగా ఐరోపా అంతటా వ్యాపించింది. ఫలితంగా సౌవార్తీకరణ ఉద్యమం ఆవిర్భవించింది.

కీర్తన 119:11 **కంఠస్థం చేయండి.** "నీ యెదుట నేను పాపము చేయకుండునట్లు నా హృదయములో నీ వాక్యము ఉంచుకొని యున్నాను.



ఒక హృదయంలో బైబిల్ ఉన్న పటాన్ని పిల్లలు గీయాలి. ఆరాధన సమయంలో వారు తను పటాలను పెద్దల ముందు ప్రదర్శించాలి మరియు దేవుని వాక్యాన్ని మనలో నిలుపుకోవాలంటే దానిని కంఠస్థం చేయడమే ఉత్తమమైన మార్గమని వివరించాలి.

**కవిత:** కీర్తన 119:9–11 లోని మూడు వచనాలను ముగ్గురు పిల్లలు ఒక్కొక్కరు ఒక వచనం చొప్పున కంఠతా చెప్పాలి.

యౌవనస్థులు దేనిచేత తమ నడత శుద్ధిపరచుకొందురు?
  నీ వాక్యమునుబట్టి దానిని జాగ్రత్తగా చూచుకొనుట చేతనే గదా?

నా పూర్ణహృదయముతో నిన్ను వెదికియున్నాను
  నన్ను నీ ఆజ్ఞలను విడిచి తిరుగనియ్యకుము.

నీయెదుట నేను పాపము చేయకుండునట్లు
  నా హృదయములో నీ వాక్యము ఉంచుకొని యున్నాను.

పెద్ద పిల్లలు మార్కు 7:1–23 వచనాల ఆధారంగా పరిసయ్యులతో యేసు మాట్లాడిన విషయాలను గూర్చి అంటే దేవుని ఆజ్ఞలకు లోబడడం మరియు మన నోటినుండి వచ్చే మాటలు స్వచ్ఛమైనవిగా ఉండేలా చూసుకోవడం గూర్చి కవితలు లేదా పాటలు వ్రాయవచ్చు.

**ప్రార్థన:** "ప్రియమైన ప్రభువా, మార్టిన్ లూథర్‌వలె ధైర్యంగా ఉండడానికి మాకు సహాయం చేయి. అతడు బోధించినట్టుగా నీవు మమ్మల్ని ప్రేమిస్తున్నావు గనుక మమ్మల్ని రక్షిస్తావని, మా స్వంత పనుల ద్వారా మేం పరలోకంలో స్థానం సంపాదించలేమని తెలుసుకొని మెలగడానికి కృపదయచేయి."

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net